జాగరణ సేవా సమితి పోస్టర్ ఆవిష్కరణ

మహా శివరాత్రి జాగరణ సేవా సమితి వాల్ పోస్టర్‌ను రాజ్యసభ సభ్యుడు మందడి అనిల్‌కుమార్‌యాదవ్ ఆదివారం ఆవిష్కరించారు. సమితి అధ్యక్షుడు మాడిశెట్టి సదానందంగుప్తా, తోట శ్రావణ్‌కుమార్, నవీన్‌కుమార్, బీఎన్ఎల్ వర్మ, హరీశ్‌కుమార్‌లతో కలిసి ఆయన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

– అబిడ్స్, మార్చి 3

శ్రీశైలానికి ఏసీ బస్సులు

సుల్తాన్‌బజార్,మార్చి 3: ఈ నెల 2 నుంచి శ్రీశైలానికి ప్రారంభించిన ఏసీ బస్సులకు అన్యూహ్య స్పందన లభించిందని టీఎస్ఆర్‌టీసీ రంగారెడ్డి రీజనల్ మేనేజర్ బి. రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహా శివరాత్రికి వెళ్లే ప్రయాణికుల కోసం ఈ ఏసీ బస్సులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. బీహెచ్ఈఎల్, జూబ్లీ, మహాత్మాగాంధీ బస్ స్టేషన్ల నుంచి ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రతి గంటకు ఒక బస్సు బయలుదేరుతుందని అన్నారు. ఈ ఏసీ బస్సు సర్వీసులలో పెద్దలకు రూ.650, పిల్లలకు రూ. 510 చార్జీ చేస్తున్నట్లు వివరించారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు అధిక సీట్లు కేటాయించాలి

కాచిగూడ, మార్చి 3: ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ మూడో సారి అధికారంలోకి రావడం ఖాయమని ఓబీసీ మోర్చా జాతీయ సభ్యుడు పెరిక సురేశ్ అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు అత్యధిక సీట్లను కేటాయించాలని కోరుతూ పెరిక సురేశ్ ఆధ్వర్యంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కలిసి సన్మానించారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలి

బాగ్‌అంబర్‌పేట యూపీహెచ్‌సీలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ముషీరాబాద్ యూపీహెచ్‌సీలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

- ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్
- వాడవాడలా పల్స్ పోలియో కార్యక్రమం

అంబర్‌పేట/కవాడిగూడ/సుల్తాన్‌బజార్/చిక్కడపల్లి/మెహిదీపట్నం/కాచిగూడ, మార్చి 3 : ఐదేళ్లలోపు పిల్లలకు తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డివిజన్ కార్పొరేటర్ బి.పద్మా వెంకటరెడ్డితో కలిసి ఎమ్మెల్యే చిన్నారులకు పోలియో చుక్కలు వేసి మాట్లాడారు. సోమవారం నుంచి ఇంటింటికీ వచ్చి ఆశ వర్కర్లు చుక్కలు వేస్తారని చెప్పారు. కార్యక్రమంలో ఎస్‌పీహెచ్ఓ డా.హేమలత, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ దీప్తిపటేల్, డాక్టర్ ఆశ్రితరెడ్డి, డాక్టర్ హరిశ్రీ గంట, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, నాయకులు ఎర్రబోలు నర్సింహారెడ్డి, శ్రీరాములుముదిరాజ్, రవీందర్, టి.రమేశ్, బాలరాజు, ఎం.శ్రీనివాస్, బీ. శ్రీను, నరహరి, రమేశ్, సాయి, ఫార్మాసిస్టు మాధురి పాల్గొన్నారు.

- బాగ్‌అంబర్‌పేట యూపీహెచ్‌సీలో టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, శంభుల ఉషశ్రీశ్రీకాంత్‌గౌడ్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. - నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత ఆదివారం డివిజన్‌లోని నర్సింహ బస్తీ దవాఖానలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు తప్పనసరిగా పోలియో చుక్కలు వేయించాలి

ప్రతి ఒక్కరూ ఐదేండ్లలోపు చిన్నారులకు తప్పనసరిగా పోలీయో చుక్కలు వేయించాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఆదివారం ముషీరాబాద్, భోలక్‌పూర్, దోమలగూడ, డీబీఆర్ మిల్స్, బైబిల్ హౌజ్, గాంధీనగర్‌లోని టీఆర్‌టీ యూపీహెచ్‌సీలలో బీఆర్ఎస్ నాయకుడు ముఠా జైసింహ, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మతో కలిసి ఆయన చిన్నారులకు పోలియో చుక్కలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దోమలగూడలోని యూపీహెచ్‌సీలో స్థానిక కార్పొరేటర్ గోడ్పల రచనశ్రీ, బీజేపీ నాయకులు జి. వెంకటేశ్, మహేందర్ బాబు, ప్రభాకర్, కేశవ రాజ్‌లతో కలిసి చిన్నారులకు చుక్కల మందును వేశారు. కవాడిగూడ, భోలక్‌పూర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్ యాదవ్, వై. శ్రీనివాస్‌రావు, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, శ్రీనివాస్‌గుప్తా, ఆర్. రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

చుక్కల మందు పంపిణీ విజయవంతం

పోలియో రహిత సమాజాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని కింగ్‌కోఠి క్లస్టర్ ఎస్‌పీహెచ్‌వో డాక్టర్ పద్మజ అన్నారు. ఆదివారం 0-5 ఐదేండ్ల చిన్నారులకు పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు సుల్తాన్‌బజార్ యూపీహెచ్‌సీ పరిధిలోని సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖాన ఆవర ణలో నిర్వహించిన కార్యక్రమంలో పీహెచ్ఎన్ రామలక్ష్మితో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. కోఠి ఆర్ఎఫ్‌పీటీసీ యూపీహెచ్‌సీ పరిధిలోని అన్ని అంగన్‌వాడీలు, కమ్యూనిటీ హాల్‌లలో, బస్‌స్టేషన్‌ల వద్ద, భాషా నిలయంలో ప్రత్యేకంగా కేంద్రాలను ఏర్పాటు చేసి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్‌రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు.

సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖానలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎస్‌పీహెచ్‌వో డాక్టర్ పద్మజ తదితరులు

చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న బాగ్ అంబర్‌పేట డివిజన్ యూపీహెచ్‌సీలో టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, ఖైరతాబాద్ డీసీసీ మహిళా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్. – అంబర్‌పేట

గాంధీనగర్ డివిజన్‌లో...

పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, తల్లిదండ్రులు వారి పిల్లలకు పోలియో చుక్కలను తప్పకా వేయించాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. గాంధీనగర్ డివిజన్‌లోని టీఆర్ఎటీ బస్తీ దవాఖానలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ రాకేశ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మా, ముచ్చకుర్తి ప్రభాకర్, ముఠా పద్మ, శ్రీనివాస్‌గుప్త, పున్న సత్యనారాయణ, రవిశంకర్‌గుప్త పాల్గొన్నారు.

చింతల్‌బస్తీ యూపీహెచ్‌సీలో చిన్నారికి చుక్కలు వేస్తున్న బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ తదితరులు

కార్వాన్,నాంపల్లిలలో..

పల్సపోలియో కార్యక్రమం నాంపల్లి, కార్వాన్ నియోజకవర్గాలలో ఆదివారం జరిగింది. నాంపల్లి నియోజకవర్గం రెడ్‌హిల్స్ డివిజన్ చింతల్‌బస్తీ యూపీహెచ్‌సీలో జరిగిన పల్స్‌పోలియో కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

- గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్, సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ మజహరుల్లాతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

కాచిగూడ డివిజన్‌లో...

పోలియో రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందని కాచిగూడ కార్పొరేటర్ ఉమాయాదవ్ అన్నారు. ఈ సందర్భంగా కాచిగూడ డివిజన్‌లోని బస్తీలు, కాలనీలలో చిన్నారులకు అదివారం పల్స్ పోలియో చుక్కలను కార్పొరేటర్ ఉమాయాదవ్, మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు, తదితరులు వేశారు.

నల్లబ్యాడ్జీలు ధరించి పోలియో చుక్కలు

సుల్తాన్‌బజార్: గత నాలుగు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు తమ ఆవేదనను వ్యక్త పరిచారు. ఈ మేరకు ఆదివారం సుల్తాన్‌బజార్ యూపీహెచ్‌సీ ఆవరణలో ప్రారంభించిన పల్స్ పోలియో కార్యక్రమంలో నల్ల బ్యాడ్జీలు ధరించి చిన్నారులకు చుక్కలను వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత యేడాది డిసెంబర్ నుంచి జీతాలు ఇవ్వక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. నిత్యం విధుల్లో ఉండి వైద్య సేవలందిస్తున్నామన్నారు. జీతాలు రాక ఇళ్లు గడవడం కష్టంగా మారిందని అన్నారు. ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించి తక్షణమే జీతాలను చెల్లించాలని కోరారు.

పల్స్ పోలియో విజయవంతం

చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న గోషామహల్ డివిజన్ కార్పొరేటర్ లాల్‌సింగ్

అబిడ్స్/కార్వాన్ మార్చి 3 : పల్స్ పోలియో కార్యక్రమాన్ని గోషామహల్ నియోజకవర్గంలో చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. గోషామహల్ కార్పొరేటర్ లాల్ సింగ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలోని పోలియో కేంద్రాలలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. బీఆర్ఎస్ పార్టీ గోషామహల్ నియోజకవర్గం బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోటి శైలేశ్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

దోమలగూడ యూపీహెచ్‌సీలో చుక్కల మందును వేస్తున్న కార్పొరేటర్ రచనశ్రీ

- కార్వాన్‌లోని జోషివాడిలోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ఆదివారం పోలియో చుక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జోషివాడి సమాజ్ అధ్యక్షుడు ఈశ్వర్ జోషి తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా ఎస్‌బీఐ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన పోలియో చుక్కల కార్యక్రమంలో బీజేపీ యువ నాయకుడు దేవర వంశీ తదితరులు పాల్గొన్నారు.

జోషివాడి ప్రభుత్వ పాఠశాలలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఈశ్వర్ జోషి

9న పండ్లు, అన్నప్రసాద వితరణ

కాచిగూడ,మార్చి 3: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 9న కురివిలోని వీరభద్రస్వామి ఆలయంలో భక్తులకు పండ్లు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వీరభద్రస్వామి సేవా సమితి ప్రధాన కార్యదర్శి కాసుల వినోద్ తెలిపారు. ఆదివారం కాచిగూడ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మాజీ చైర్మన్ మేకదామోదర్‌రెడ్డి, మల్లికార్జున్, సాయికృష్ణ, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'శృంగార నైషధము-పరిచయము' పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వక్తలు

రవీంద్రభారతి, మార్చి 3 : అచ్చంగా తెలుగు ప్రచురణల నుంచి వచ్చిన 102వ పుస్తకం శ్రీబాలాంత్రపు వెంకటరమణ రచించిన 'శృంగార నైషధము-పరిచయము' పుస్తకావిష్కరణ సభ రవీంద్రభారతిలోని సమావేశం మందిరంలో నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య అనుమాండ్ల భూమయ్య పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ.. పంచ కావ్యాలను పాఠక మిత్ర పద్ధతిలో రచించటమే గాక ఉత్తర హరివంశము, రాఘవ పాండవీయము, శృంగారనైషధము, గ్రంథాలను కూడా అదే పద్ధతిలో రాసిన రచయిత కృషిని ప్రశంసించారు. గన్నమరాజు గౌరీమనోహర బాబు, కాశీనాథుని రాధ, నారుమంచి అనంతకృష్ణ, ఈ సభలో అతిథులుగా పాల్గొని రచయితను అభినందించారు.

బహుజన సాంస్కృతిక విప్లవం రావాలి

సదస్సులో మాట్లాడుతున్న బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ

చిక్కడపల్లి, మార్చి 3: బహుజన సాంస్కృతిక విప్లవం రావాల్సిన అవసరం ఉందని ప్రముఖ సినిమా డైరెక్టర్ ప్రేమ్‌రాజ్ అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో బహుజన సాహిత్య అకాడమీ (బీఎస్ఏ) తెలంగాణ 7వ రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రేమ్ రాజ్, అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ హాజరయ్యారు. బీఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. గౌతం అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో బీఎస్ఏ నేషనల్‌కో ఆర్గనైటర్ డాక్టర్ విజయలలిత, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు జంపన శ్రీనివాస్‌గౌడ్, రవికుమార్, వెంకటేశం పాల్గొన్నారు.

వాల్మీకి రామాయణం పరమ ప్రామాణికం

ముషీరాబాద్, మార్చి 3: వాల్మీకి రామాయణం పరమ ప్రామాణిక గ్రంథం అని ప్రముఖ ప్రవచనకర్త అన్నదానం చిదంబర శాస్త్రి అన్నారు. ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో కాసలనాడు బంధువులు మహర్షి అన్నదానం చిదంబర శాస్త్రిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చిదంబర శాస్త్రి మాట్లాడుతూ.. మానవ ధర్మం ఏది అనుసరణీయమనే విషయం రామాయణ మహాకావ్యం మూలమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం.శ్రీనివాసరావు, సుబ్రమణ్యమణి, నాగవాణి, సూర్యకాంతం, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాల ఏర్పాటు నిర్ణయంపై హర్షం

సమావేశంలో మాట్లాడుతున్న బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్

చిక్కడపల్లి, మార్చి 3 : ట్యాంక్‌బండ్‌పై మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం పట్ల తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం చిక్కడపల్లిలోని సమన్వయ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విప్లవ వీరుడు సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్, గడ్డమీది విజయ్‌కుమార్‌గౌడ్, పోతగాని ఐలన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భజరంగ్ సేన తెలంగాణ నూతన కమిటీ

కాచిగూడ,మార్చి 3: భజరంగ్ సేన తెలంగాణ నూతన కమిటీని ఎన్ఆర్ లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో ఆదివారం కాచిగూడలో కార్యాలయంలో ఎన్నుకున్నారు.

భజరంగ్ సేన ఉపాధ్యక్షుడిగా యర్రం శ్రీనివాస్, మెదక్ జిల్లా అధ్యక్షుడిగా గోవింద్ ఇండోరియా, సూర్య శుక్లా, ప్రధాన కార్యదర్శిగా వినయ్‌తివారి, సలహారుడిగా నంద్‌కిశోర్ అగర్వాల్, ఉపాధ్యక్షుడిగా మనోజ్ మొగిలిగడ్డ, నగర అధ్యక్షుడిగా అభినయ్‌తివారి, కార్యవర్గ సభ్యులుగా సునీల్ అగర్వాల్, అజయ్‌నాయుడు, జగదీశ్, రామేశ్వర్‌మిశ్రా, ఆనంద్‌మిశ్రా, రాఘవకుమార్, సంజయ్ దయామ, చంచల్‌సుగంద్, రాజేందర్ తివారి, నరేశ్ రాజారాం లను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.

'మున్సిపల్ కార్మికులపై వేధింపులు ఆపండి'

అంబర్‌పేట, మార్చి 3 : అంబర్‌పేట నియోజకవర్గంలో మున్సిపల్ కార్మికుల పట్ల కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బయోమెట్రిక్ విధానాన్ని ఆసరాగా చేసుకొని మున్సిపల్ కార్మికులను వేధించడం సరైన విధానం కాదని బీఆర్‌టీయూ గ్రేటర్ అధ్యక్షుడు పోలె నిరంజన్ అన్నారు. ఎవరైనా తప్పు చేసి ఉంటే వారిపై చర్యలు తీసుకోవాలని చెప్పారు. భవిష్యత్తులో కార్మికులకు ఎలాంటి సమస్యలు వచ్చిన బీఆర్‌టీయూ తరపున పోరాటం చేస్తామని అన్నారు.

7న జాబ్ మేళా

అబిడ్స్, మార్చి 3 : ఈ నెల 7న మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు డెక్కన్ బ్లాస్టర్స్ చైర్మన్ మన్నన్ ఖాన్ ఇంజినీర్ ఒక ప్రకటనలో తెలిపారు. క్యూబిక్ ఓవర్‌సీస్ సౌజన్యంతో మాసాబ్‌ట్యాంక్‌లోని ఖాజా మాన్షన్ ఫంక్షన్ హాల్‌లో ఈ జాబ్ ఫెయిర్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పది నుంచి డిగ్రీ వరకు చదువుకున్న వారు జాబ్‌మేళాలో పాల్గొన వచ్చని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 8374315052 లో సంప్రదించాలని కోరారు.

523 స్థానాల్లో భారతీయ జవాన్ కిసాన్ పార్టీ పోటీ

రవీంద్రభారతి, మార్చి 3 : స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా జవాన్లకి, రైతులకు ఎలాంటి న్యాయం జరగడంలేదని, ఈ అన్యాయాలపై గళమెత్తడానికే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ఉన్న 523 స్థానాలలో పోటీ చేస్తామని భారతీయ జవాన్ కిసాన్ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారాయణ అంకుష్, ఉపాధ్యక్షుడు కేఎన్ నాయర్, తెలంగాణ స్టేట్ కో-ఆర్డినేటర్ బూర సైదయ్యగౌడ్, జాతీయ కన్వీనర్ రాధాకృష్ణన్, జాతీయ కో-ఆర్డినేటర్ సుదర్శి మోహన్‌రావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ రఫిక్ తెలిపారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో వారు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి అభ్యర్థి సురేశ్‌ను నారాయణ అంకుష్ ప్రకటించారు. బంగారు కృష్ణమూర్తి, అన్ని రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

చెప్పల్‌బజార్‌లో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న కాచిగూడ కార్పొరేటర్ ఉమాయాదవ్, డాక్టర్ మనోజ్‌రెడ్డి తదితరులు. – కాచిగూడ

మొక్కలు నాటడం అందరి బాధ్యత

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి సీహెచ్ ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. రెడ్‌హిల్స్ డివిజన్ ఏడుగుళ్ల ఆలయం ఆవరణలో ఆయన నాయకులు ప్రదీప్‌కుమార్‌అగర్వాల్, నరేందర్ తదితరులతో కలిసి మొక్కలు నాటారు.

– మెహిదీపట్నం మార్చి 3

పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

కాచిగూడ, మార్చి 3: ఒకటవ తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొని చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ సమ్మేళనంలో 355 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్ నిర్మాణ పనులు ప్రారంభం

పీపుల్స్ పార్కులో ఓపెన్ జిమ్ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పావని

చిక్కడపల్లి, మార్చి 3 : గాంధీనగర్ డివిజన్‌లోని పీపూల్స్‌పార్కులో రూ.11లక్షల వ్యయంతో చేపట్టనున్న ఓపెన్ జిమ్ నిర్మాణ పనులను ఆదివారం డివిజన్ కార్పొరేటర్ పావని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్థానికుల కోసం కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి చొరవతో సీఎస్ఆర్ నిధులతో నూతన జిమ్ పనులను ప్రారంభించినట్లు వివరించారు. కార్యక్రమంలో బీజేవైఎం నగర మాజీ అధ్యక్షుడు ఎ. వినయ్‌కుమార్, రత్నసాయి చంద్, పీపుల్స్ పార్క్ వెల్ఫేర్ అస్సోయేషన్ సభ్యులు రంగారాజు, ప్రేమ్‌కుమార్, ఎం. శివకుమార్, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యసభ నిధులతో ముషీరాబాద్‌ను అభివృద్ధి చేస్తా..

ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్‌ను సత్కరిస్తున్న ముషీరాబాద్ కాంగ్రెస్ నాయకులు

కవాడిగూడ, మార్చి 3: ముషీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు ఎం. అనిల్‌కుమార్‌యాదవ్ అన్నారు. రాజ్యసభ నిధులతో ముషీరాబాద్ అభివృద్ధికి పాటుపడుతానన్నారు. ఆదివారం ముషీరాబాద్‌లోని కశిష్ ఫంక్షన్ హాల్‌లో రాజ్యసభ సభ్యుడుగా నియామకమైన ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్‌కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించి గజమాలతో సత్కరించారు. మాజీ కార్పొరేటర్లు కల్పనాయాదవ్, వాజీద్ హుస్సేన్, నాయకులు డి.కృష్ణ, అంజియాదవ్, శ్రీనివాస్ యా దవ్, సురేశ్, హరికృష్ణ, లింగంగుప్తా, అంజిరెడ్డి పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె. జంగయ్య

కవాడిగూడ, మార్చి 3: ఖజానా కార్యాలయాల్లో ఆమోదం పొంది ఆర్థిక శాఖ వద్ద రెండేండ్లుగా పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్, జీపీఎఫ్, టీఎస్ జీఎల్ఐ, పీఆర్‌సీ, డీఏ బకాయిలు, సప్లిమెంటరీ జీతాలు, ఫెన్షన్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం దోమలగూడలోని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు కే జంగయ్య అధ్యక్షతన టీఎస్ యూటీఎఫ్ ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా పెండింగ్ బిల్లులను ఈ నెలాఖరులోగా మంజూరు చేయాలని అన్నారు. అదే విధంగా సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. ఈ సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్ రాములు, సీహెచ్ దుర్గాభవాణి, కోశాధికారి టి. లక్ష్మారెడ్డి, కార్యదర్శులు కే సోమశేఖర్, ఎం. రాజశేఖర్‌రెడ్డి, ఎ. వెంకట్, ఈ. గాలయ్య, ఎ. సింహాచలం, వై. జ్ఞానమంజరి, పి. మాణిక్‌రెడ్డి, మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తిపన్ను పరిష్కార వేదిక షురూ

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న డీసీ మారుతిదివాకర్

అంబర్‌పేట, మార్చి 3 : ఆస్తిపన్నుకు సంబంధించి ఏవైనా సమస్యలు, ఫిర్యాదులు ఉంటే ప్రతి ఆదివారం నిర్వహించే ఆస్తిపన్ను పరిష్కార వేదికలో పరిష్కరించుకోవచ్చని అంబర్‌పేట సర్కిల్ డీసీ మారుతిదివాకర్ తెలిపారు. సర్కిల్ కార్యాలయంలో ఆదివారం ఆస్తిపన్ను పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ.. ఆస్తిపన్నుకు సంబంధించి రివిజన్ పిటిషన్లు, పన్ను అసెస్‌మెంట్లు, బకాయిల సమస్య, లీగల్ కోర్టు కేసులు వంటివి ఏవైనా ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. ప్రతి ఆదివారం సర్కిల్ కార్యాలయంలో ఈ పరిష్కార వేదిక ఉంటుందన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

కాచిగూడ,మార్చి 3: పేదలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సాయికృష్ణ న్యూరో దవాఖాన మేనేజింగ్ డైరెక్టర్ జి.రాంరెడ్డి కోరారు. ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా హెడ్, నెక్ సర్జన్,